ChimataMusic.com

# మామ కూతురా నీతో మాటున్నది..

**చిత్రం: మన ఊరి కథ (1976)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: మైలవరపు గోపి**

**సంగీతం: J V రాఘవులు**

---

**పల్లవి:**

మామకూతురా నీతో మాటున్నదీ..

పడుచు గుండె నీ పొందే కోరుతున్నది..

నువ్వు ఔనంటే జొన్నచేను చాటున్నదీ.. చాటున్నది!!

మామ కూతురా.. ఆ అ ఆ..

ఆ అ ఆ.. ఓ ఒ ఓ.. ఆ అ ఆ..

వగల మారి బావయ్యా రభస చెయ్యకూ..

పగలు రాత్రి లేకుండా దారి కాయకు..

నువ్వు దారి కాసి నలుగురిలో అలుసు చేయకూ.. నా పరువుతీయకు!!

వగల మారి బావయ్యా.. ఆ..

ఓ ఒ ఓ.. ఓ ఒ ఓ.. ఓ ఒ ఓ..

**చరణం 1:**

యాతమెక్కుదామన్నా నీ ఊసే..
అరకదున్నుతూవున్నా ఆ ధ్యాసే..
యాతమెక్కుదామన్నా నీ ఊసే..
అరకదున్నుతూవున్నా ఆ ధ్యాసే॥

పూలు ముడువబోతున్నా నీ ఊసే..
నే చల్ల చిలకబోతున్నా ఆ ధ్యాసే॥
ఓ ఒ ఓ.. ఓ ఓ ఓ..

మామకూతురా నీతో మాటున్నదీ..
పడుచు గుండె నీ పొందే కోరుతున్నది..
నువ్వు ఔనంటే జొన్నచేను చాటున్నదీ.. చాటున్నది॥

మామ కూతురా.. ఆ అ ఆ..
ఆ అ ఆ.. ఓ ఒ ఓ.. ఆ అ ఆ..

## చరణం 2:

పగలంతా కోరికతో తెలవారే..
రేయేమో పగటి కలలు సరిపోయే..
పగలంతా కోరికతో తెలవారే.. హోయ్
రేయేమో పగటి కలలు సరిపోయే॥

వలపేమో నీచెంతకు తరిమిందీ..
పాడు సిగ్గేమో పగ్గమేసి లాగిందీ॥
ఓ ఒ ఓ.. ఓ ఓ ఓ..

మామకూతురా నీతో మాటున్నదీ..
పడుచు గుండె నీ పొందే కోరుతున్నది..
నువ్వు ఔనంటే జొన్నచేను చాటున్నదీ.. చాటున్నది॥

**మామ కూతురా.. ఆ అ ఆ..**

**ఆ అ ఆ.. ఓ ఒ ఓ.. ఆ అ ఆ..**